www.kalamjyothi.com

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

బుధవారం
07.10.2026

కలంజ్యోతి తెలుగు దినపత్రికలో సువర్ణావకాశం!

మీరు జర్నలిజం రంగంలో రాణించాలనుకుంటున్నారా?
సమాజంలో మీ కలం ద్వారా మార్పు తీసుకురావాలని ఉందా?
అయితే మా 'కలంజ్యోతి' కుటుంబం మీ కోసమ ఎదురుచూస్తోంది!





'కలంజ్యోతి' దినపత్రికకు తెలంగాణలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాలలో పని చేయుటకు ఉత్సాహవంతులైన **విలేకరులు (Reporters)** కావలెను.

కొత్తవారికి ప్రత్యేక అవకాశం:
మీకు ఆసక్తి, రాయాలనే తపన ఉంటే చాలు.
సమాజం పట్ల బాధ్యత, కష్టపడే తత్వం ఉంటే చాలు.
ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి ఐడీ కార్డు అందించబడును.



సెంటర్లు
ఖానాపూర్, కడెం, మామడ, లక్ష్మణ్ చందా, సారంగాపూర్, దిలావర్‌పూర్, కుంటాల, లోకేశ్వరం, బాసర, బైంసా, ముధోల్

ఆసక్తి గల వారు వీ వీరాలను వాట్సాప్ లేదా కాల్ చేయండి.
+91 90000 02112,
+91 9494 009 003

కేసీఆర్ ఫ్యామిలీకి నోటీసులు!



- ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- 45 ఎకరాల తేడా ఉన్నట్లు అధికారుల వెల్లడి
- అమరవీరుల కాలనీగా అభివృద్ధికి సీఎం ఆదేశం
- జూన్ 2 నాటికి పూర్తి చేయాలని గడువు

మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూముల వ్యవహారంలో రేవంత్ సర్కార్ దూకుడు పెంచింది. ఎర్రవల్లి సర్వేలో 45 ఎకరాల ప్రభుత్వ భూమి గల్లంతైనట్లు తేలడంతో, ఆ రికార్డులను సమర్పించాలంటూ కేసీఆర్ కుటుంబానికే నోటీసులు జారీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అంతేకాకుండా ఆ భూమిని స్వాధీనం చేసుకుని అమరవీరుల కాలనీగా నిర్మిస్తామని స్పష్టం చేయడంతో రాజకీయ వర్గాల్లో ఈ నిర్ణయం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది.

3లో..

ప్రజలపై రూ.5,420 కోట్ల విద్యుత్ భారం



- దసరా, దీపావళి వేళ సర్కారు పిడుగు
- ఛార్జీల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

2లో

కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు రద్దు

- కొత్త స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం
- ప్రజాధనం రూ.1,200 కోట్లు ఆదా
- వన్-వే ట్రాఫిక్ విధానం శాశ్వతం
- వచ్చే ఏడాది నాటికి కొత్త బ్రిడ్జి పూర్తి : జీహెచ్ఎంసీ

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 07) :
హైదరాబాద్‌లోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ గతంలో ప్రతిపాదించిన బహుళ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసింది. వాటి స్థానంలో అత్యాధునిక డిజైన్‌తో కూడిన స్టీల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం తెలుపుతూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సుమారు రూ.1,200 కోట్ల ప్రజాధనం ఆదా కానుందని అధికారులు వెల్లడించారు.

రూ.1,200 కోట్లు ఆదా..
సవరించిన ప్రణాళిక ప్రకారం జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫఖంజా కాలేజీ వరకు ఆరు లేన్ల స్టీల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. బంజారా హిల్స్ రోడ్ నెం.1 వైపు వెళ్లేందుకు వీలుగా దీనికి ప్రత్యేక ర్యాంప్‌ను అనుసంధానిస్తారు. గతంలో

మిగతా2లో..



కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
బుధవారం 07.10.2026
2
www.kalamjyothi.com

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలి

ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించాలి

నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 06) : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, క్షేత్రస్థాయి సమగ్ర పరిశీలన అనంతర మే నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజ నం అందేలా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించా రు. ఖానాపూర్‌లో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ప్రభు త్వ భూముల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కా రం తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ లబ్ధిదారుల ఎంపికకు ముందు క్షేత్రస్థాయి విచారణ, అర్హతల నిర్ధారణ పక్కాగా పూర్తి చేయా లని, ఇళ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం కావడానికి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచే యాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అంకితభావంతో కృషి చేయాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సూచిం చారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్ట ర్ రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు సుజాత, భాజా మొయి నుద్దీన్, ఎంపీడీవో రాధా రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, వివిధ శాఖల అధికా రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు ఆసరా కల్పించాలి

- లేదంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు తప్పవు
- తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్
- సబ్ కలెక్టరేట్ వద్ద ధర్నా



కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 06) : అర్హులైన బీడీ కార్మికులందరికీ ఆసరా పెన్షన్ పథకంలో దరఖా స్తు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్మల్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు కట్ట రాజన్న మాట్లాడుతూ కొన్నేళ్లుగా బీడీ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమ తమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడుతూ వృద్ధాప్యంలో కనీస జీవన భద్రత లేక అల్లాడుతు న్న కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉందన్నారు. అర్హులైన ప్రతి కార్మికుడికి పెన్షన్ మంజూరు చేయడంతో పాటు వృద్ధులకు చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభిం చాలని కోరారు. కార్మికుల న్యాయమైన సమస్యల ను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.బక్కన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. రామలక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. గంగన్న, కమిటీ సభ్యురాలు కే.లక్ష్మి, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకుడు వి.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజులను బీసీ-ఏలోకి మార్చాలి

రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలి

మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చేపూరి శంకర్

కలంజ్యోతి, నర్సాపూర్ (అక్టోబర్ 06) : ముది రాజులను ప్రస్తుతం ఉన్న బీసీడీ గ్రూప్ నుంచి బీసీఏ గ్రూప్‌లోకి మార్చాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మన్నె దిగంబర్ ఆధ్వర్యంలో మంగ ళవారం పట్టణంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చేపూరి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ముదిరాజులు అత్యధిక జనాభా కలిగిన ప్రధాన సామాజిక వర్గాల్లో ఒకటైనప్ప టికీ, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ముదిరాజ్ యువత చైతన్యవంతమై తమ న్యా యమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరా డాలని పిలుపునిచ్చారు. ఓటును అమ్ముకోకుం డా తమ భవిష్యత్తు కోసం నిలబడాలని, పిలుపుల కోసమే కాకుండా సమాజ సమస్యలు తెలిసిన వెంటనే స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు.

స్పందించకపోతే మరో ఉద్యమం..

తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చినప్పుడే సామాజిక న్యాయం చేకూరు తుందని శంకర్ పేర్కొన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పం దించకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె దిగంబర్ మాట్లాడుతూ ముదిరాజుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం నాయకులు, సంఘం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు రద్దు

▶▶ మొదటిపేజీ తరువాయి

ఈ పనులకు సంబంధించి కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కు ఇచ్చిన అవార్డును ఉపసంహరించుకుని, కొత్త డిజైన్ నిర్మాణ బాధ్యతలను మేఘా ఇంజి నీరింగ్‌కు అప్పగించారు. భూసేకరణ వ్యయం తగ్గడం వల్ల రూ.800 కోట్లు, నిర్మాణ వ్యయం తగ్గడం ద్వారా మరో రూ.400 కోట్లు కలిపి మొత్తంగా రూ.1,200 కోట్లు ఆదా అవుతాయని అంచనా వేశారు.

వన్-వే విధానమే శాశ్వతం..

ఈ ప్రాజెక్టుపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి.కర్ణన్ మాట్లాడుతూ, కేబీఆర్ పార్క్ చుట్టూ గతంలో తలపెట్టిన హెచ్‌సిటీ పనులను పూర్తిగా రద్దు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వన్‌వే ట్రాఫిక్ విధానం సత్ఫలితాలు ఇస్తుండటం తో దానినే శాశ్వతం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఆరు లేన్ల స్టీల్ బ్రిడ్జిని నిర్మించి, వచ్చే ఏడాది నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. పర్యావ రణ సున్నిత ప్రాంతంలో చెట్ల నరికివేత వివాదాల కు తావులేకుండా, పార్క్ పచ్చదనానికి ఎలాంటి విఘాతం కలగకుండా మాదాపూర్, హైటెక్ సిటీ వైపు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం సాగేలా ప్రభుత్వం ఈ సరికొత్త కారిడార్‌ను రూపొందించింది.

ప్రజలపై రూ.5,420 కోట్ల విద్యుత్ భారం

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 07) : తెలం గాణలో ప్రజల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని, పండుగల వేళ శుభవార్త చెబు తుందనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై పిడుగులాంటి భారాన్ని మోపుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్రస్థాయి లో ధ్వజమెత్తారు. దసరా, దీపావళి కానుకగా రాష్ట్ర ప్రజలపై ఏకంగా రూ.5,420 కోట్ల విద్యుత్ భారాన్ని మోపేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే కరు వు పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం, నింగినంటిన నిత్యావసరాల ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సామాన్యుల నడ్డి విరిచేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని ఆరోపించారు.

వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి..

ప్రజలపై విద్యుత్ ఛార్జీల పెంపు ద్వారా అదనపు భారాన్ని మోపడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్ర భుత్వం ప్రతిపాదించిన ఈ విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను పట్టిం చుకోకుండా ఛార్జీలను పెంచితే చూస్తూ ఊరుకో బోమని, ప్రజా పక్షాన బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు.



పార్కింగ్ లేని మాల్స్‌పై చర్యలు తీసుకోండి

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 06) : నిర్మల్ పట్టణం లో పార్కింగ్ నిబంధనలు పాటించకుండా నిర్వ హిస్తున్న షాపింగ్ మాల్స్, ఫుట్‌పాత్‌ల ఆక్రమణ లపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ హైదర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో అధి కారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశా రు. నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ స్థలాలు లేకుండానే వ్యాపార సముదాయాలు నడుపుతు న్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనాలను రోడ్లపైనే పార్క్ చేయడం వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్య లు తలెత్తుతున్నాయని, మున్సిపల్ అధికారుల ని ర్లక్ష్యంపై విచారణ చేపట్టి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బం దులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమా ర్, కోశాధికారి అబ్దుల్ సాదిక్ పాల్గొన్నారు.

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

3

బుధవారం 07.10.2026

www.kalamjyothi.com



శామ్యూల్‌రెడ్డికి సామేలు పరామర్శ

కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం (అక్టోబర్ 06) : హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, ప్రజా నాయకుడు, ఎన్‌సీపీ ఎన్‌వైసీ రాష్ట్ర గౌరవ సలహాదారు శామ్యూల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఎన్‌సీపీ ఎన్డీఏ మహాకూటమి ఎన్‌వైసీ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ కార్యవర్గ సభ్యుడు మద్దిశెట్టి సామేలు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. శామ్యూల్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రస్తుతం తీసుకుంటున్న చికిత్స, వైద్యుల సూచనలపై ఆరా తీశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

సేవా దృక్పథం స్ఫూర్తిదాయకం..

అనంతరం మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ శామ్యూల్ రెడ్డి ఒక వ్యక్తి కాదు వ్యవస్థ అని, పేదలకు, అనాథలకు అండగా నిలబడే ఆయన సేవా దృక్పథం నిజంగా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా, కులమతాలకు తావులేకుండా ఆయన చేస్తున్న సేవలు మరువలేనివని, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరారు. శామ్యూల్ రెడ్డికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఆత్మీయ కలయికలో ఇరువురు నేతలు రాష్ట్రంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సేవలు అభినందనీయం

ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు సంగెం శంకర్

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 06) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా మండలంలోని జీడిగడ్డ గ్రామపంచాయతీలో అంగన్ మిలన్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు సంగెం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందితో ఆత్మీయంగా ముచ్చటించిన నాయకులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్థానిక ఉపసర్పంచ్ భూక్య హరీష్, గ్రామ పెద్దలు భూక్య రవీందర్, రవి, రూపవతి తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- లేకుంటే నిరవధిక సమ్మె తప్పదు
- నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి
- బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 07) : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం వెంటనే అమలు చేయాలని బీఆర్‌టీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా డే సందర్భంగా పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశాలకు రూ.18 వేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏలు ప్రకటించిన ప్రభుత్వం, డీఏలు లేని ఆశా వర్కర్లు, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలను ఎలా పెంచుతుందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చకపోతే ఆశా కార్యకర్తలు నిరవధిక సమ్మెకు దిగడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

అదనపు పనుల పేరుతో వేధించొద్దు..

ఆశా వర్కర్లతో జాబ్ చార్టులో లేని పారితోషకం రాని పనులను చేయిస్తూ ఏఎన్‌సీ టార్గెట్ల పేరిట తీవ్ర వేధింపులకు గురిచేయడం తగదని యువరాజు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పీహెచ్‌సీల్లో మెడికల్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఆశాలతో బలవంతంగా సబ్ సెంటర్ డ్యూటీలు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వారిపై అదనపు పనిభారం మోపడం ఆపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య, జిల్లా నాయకురాళ్లు సుజాత, రమ, రజిత, రమ్య, జ్యోతి, కవిత, జ్యోత్స్న, సృజన తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సేవలు వెలకట్టలేనివి

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 06) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలతో పాటు ఆయన 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని బీజేపీ ఇల్లంతకుంట మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దలింగాపూర్, రామోజీపేట అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాసం సునీతా దేవి, ల్యాగల రమాదేవి, కేతిరెడ్డి కళ్యాణి, పసుల అంజలి, ఆయాలు పసుల మధుమతి, మొలంకుల సత్తవ్వ, ల్యాగల మమతలకు శాలువాలు కప్పి వారి సేవలను అభినందించారు. అనంతరం కరికె నవీన్ కుమార్ మాట్లాడుతూ పసిపిల్లల పోషణ, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ సిబ్బంది నిస్వార్థ సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. గ్రామీణ ప్రాంత మహిళలకు సంరక్షణపై అవగాహన కల్పించడంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని వారిని గౌరవించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మారవేని దివ్యరాజు, మండల నాయకుడు అమ్ముల అశోక్, సీనియర్ నాయకుడు దండవేణి రజనీకాంత్, మండల నాయకురాలు అల్వాల భారతి, బూత్ అధ్యక్షులు గాదె మధు, కీర్తి రాజు, మహిళలు, తల్లులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కేసీఆర్ ఫ్యామిలీకి నోటీసులు!

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 07) : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల భూముల సర్వే నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 388 ఎకరాల భూమి ఉండగా, క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో కేవలం 343 ఎకరాలు మాత్రమే తేలినట్లు అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. దీంతో రికార్డుల్లో కనిపించకుండా పోయిన 45 ఎకరాల భూమి ఎక్కడుందో వెంటనే గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆ భూమిని సమగ్రంగా గుర్తించేందుకు ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాలకు ప్రత్యేక సర్వే నోటిఫికేషన్లు జారీ చేయాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, సదరు భూములకు సంబంధించిన పూర్తి రెవెన్యూ రికార్డులను సమర్పించాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

అమరవీరుల కాలనీగా సర్వే నంబర్ 325 భూమి..

సర్వే నంబర్ 325లోని భూమిని తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. అక్కడ ఆధునిక వసతులతో కూడిన 'అమరవీరుల కాలనీ' నిర్మించి, అర్హులైన అమరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు అందజేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగిస్తూ, వచ్చే ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పనులన్నీ పూర్తి చేయాలని గడువు విధించారు.

గతంలో అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు..

మాజీ సీఎం కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని ప్రభుత్వ, అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ జరిపిస్తామని గతంలో శాసనసభ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ ఆదేశాలకు అనుగుణంగా రెవెన్యూ యంత్రాంగం ఇటీవలి వారాల్లో క్షేత్రస్థాయిలో విస్తృత సర్వే నిర్వహించి ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పించింది. ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం తాజా చర్యలకు ఉపక్రమించింది.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
4
బుధవారం 07.10.2026
www.kalamjyothi.com



సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

ఓటీపీ, పిన్ నంబర్లు

ఇతరులకు చెప్పొద్దు

ఎస్పీ జానకి షర్మిల పిలుపు

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 06) : ప్రస్తుత డిజిటల్ యుగంలో రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ స్వీయ రక్షణ పాటించాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల సూచించారు. జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసాన్ని పురస్కరించుకుని ప్రజల్లో విస్తృత చైతన్యం తెచ్చేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఆన్‌లైన్ బంపర్ ఆఫర్లను గుడ్డిగా నమ్మవద్దని హెచ్చరించారు. నకిలీ లోన్ యాప్‌లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, భారీ లాభాల పేరిట వచ్చే పెట్టుబడి పథకాలు, ఫేక్ కస్టమర్ కేర్, సోషల్ మీడియా, యూపీఐ ఆధారిత మోసాల పట్ల అత్యంత జాగరూకతతో వ్యవహరించాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, సీవీవీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే మోసపోయిన నగదును రికవరీ చేసేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ విభాగం అధికారులు, ఎస్సైలు శ్రావణి, ముత్యం తదితరులు పాల్గొన్నారు.



హరిత గ్రామంగా తీర్చిదిద్దాలి

గుండ్లమాచునూర్

సర్పంచ్ శ్రీహరి

కలంజ్యోతి, నర్సాపూర్ (అక్టోబర్ 06) : గ్రామస్తులందరూ మొక్కల పెంపకంలో భాగస్వాములై గుండ్లమాచునూర్‌ను ఆదర్శ హరిత గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ శ్రీహరి పిలుపునిచ్చారు. మంగళవారం హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా సంరక్షించాలని కోరారు. బతుకమ్మ సంబరాల నిర్వహణ కోసం చెరువు కట్టపై సైతం సీసీ రోడ్డు నిర్మించడంతో పాటు పెద్ద ఎత్తున మొక్కలు నాటినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు భద్రేశ్, జగన్ యాదవ్, సంతోష బాబు, సంతోషా రమేష్, మల్లమ్మ మల్లేష్, లక్ష్మీ శ్రీనివాస్, అంకిత ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నాయకులు శ్రీశైలం, అశోక్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో తీవ్ర కరవు.. 320 మండలాల్లో దుర్భిక్షం

- **ఎల్ నినో ప్రభావంతో సగానికిపైగా ప్రాంతాల్లో దుస్థితి**
- **అక్టోబర్ నెలాఖరులోగా నివేదిక ఇవ్వాలని సీఎస్ సంజయ్ జజూ ఆదేశం**
- **త్వరలో అఖిలపక్ష భేటీ..**
- **కేంద్ర సాయం కోసం ఢిల్లీకి మంత్రుల బృందం**



కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 07) : ఎల్ నినో ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో కరవు తీవ్రత అత్యంత ఆందోళనకర స్థాయికి చేరింది. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలోని 18 జిల్లాల పరిధిలోని 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నట్లు అధికార యంత్రాంగం వెల్లడించింది. మొత్తం 33 జిల్లాల్లోని 621 మండలాలకు గాను సగానికి పైగా మండలాలు కరవు కోరల్లో చిక్కుకున్నట్లు స్పష్టమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై తక్షణమే సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జజూ అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

అక్టోబర్ నెలాఖరుకు సమగ్ర నివేదిక..

ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జల, వ్యవసాయ, పంచాయతీ రాజ్ శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి, నిబంధనల ప్రకారం కరవు మండలాలను గుర్తించాలని సీఎస్ స్పష్టం చేశారు. నైరుతి రుతుపవనాల వర్షపాతంతో పాటు 12 ప్రామాణిక అంశాలను పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ చివరి నాటికి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినందున, అందుకు అవసరమైన సమగ్ర వివరాలతో మరో నివేదికను రూపొందించాలని సూచించారు.

కేంద్ర సాయం కోరనున్న ప్రభుత్వం..

కరవు పరిస్థితుల అధ్యయనానికి ప్రభుత్వం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. త్వరలోనే రాష్ట్ర మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ప్రభావిత మండలాలను కరవు ప్రాంతాలుగా అధికారికంగా గుర్తించి, తగిన ఆర్థిక ప్యాకేజీ అందించాలని కోరనుంది. కాగా, ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్లో రాష్ట్రంలో 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. గతంలో 235 మండలాల్లో కరవు పరిస్థితులు ఉండవచ్చని భావించగా, తాజా క్షేత్రస్థాయి పరిశీలనల అనంతరం ఆ సంఖ్య ఏకంగా 320కి చేరింది.



డాక్టర్ వెంకటేశ్వర్లుకు కన్నీటి నివాళి

వైద్యుడిగా ఆయన సేవలు మరువలేనివి

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణాప్రతాప్‌రెడ్డి

కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 06) : నర్సంపేట పట్టణ కేంద్రంలోని చంద్ర ఆప్టికల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ వర్దల్లి వెంకటేశ్వర్లు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని మంగళవారం ఆయన సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తిని కేవలం ఉపాధిగానే కాకుండా ప్రజాసేవగా భావించి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన మానవతావాది డాక్టర్ వెంకటేశ్వర్లు అని కొనియాడారు. ఆయన మరణం పట్టణానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేస్తూ, మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, నియోజకవర్గ నాయకుడు జూలూరు మనీష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, కొంకీస విష్ణుష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు ఠాకూర్ విజయ్ సింగ్, నాయకులు అజీమ్, అరవింద్, అనిల్, గోస్కుల సందీప్, కొండ్ర తరుణ్ సాయి, గోగుల సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్.. 100 మందికి పైగా అరెస్ట్

దక్షిణాదిలోని 5 రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 07) : సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉక్కుపాదం మోపింది. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఏకకాలంలో చేపట్టిన మెగా ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఏజెంట్లను అధికారులు అరెస్టు చేశారు. సైబర్ మోసగాళ్లకు అక్రమ లావాదేవీల కోసం 'మ్యూల్' బ్యాంకు ఖాతాలు, నకిలీ కేవైసీ పత్రాలను సరఫరా చేస్తున్నారనే పక్కా ఆధారాలతో వీరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి భారీ సంఖ్యలో డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

రూ.11 కోట్ల దోపిడీ కేసుతో లింక్..

హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రముఖ వైద్యుడిని బురిడీ కొట్టించి రూ.11 కోట్లు కాజేసిన భారీ మోసం కేసు విచారణలో భాగంగా ఈ అరెస్టులు వెలుగు చూశాయి. బాధితుడి నుంచి కొల్లగొట్టిన సొమ్మును ఈ ముఠా సరఫరా చేసిన మ్యూల్ ఖాతాలకే మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఆన్‌లైన్ పెట్టుబడులు, ఫిషింగ్ మోసాల ద్వారా వచ్చే నల్లధనాన్ని విదేశాలకు తరలించడానికి సైబర్ నేరగాళ్లు ఈ ఖాతాలను సాధనంగా వాడుతున్నారు. ఈ వ్యవహారం వెనుక దుబాయ్‌తో పాటు ఇతర దేశాల్లోని సూత్రధారుల హస్తం ఉన్నట్లు అనుమానిస్తున్న అధికారులు, పట్టుబడిన వారందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలించి విచారిస్తున్నారు.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
బుధవారం 07.10.2026
5
www.kalamjyothi.com



కాన్షీ రాం ఆశయ సాధనకు ఐక్యంగా సాగాలి

చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 06) : బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరాం 20వ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించనున్న చలో వరంగల్ బహుజన రాజ్యాధికార సమరభేరి వాల్ పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించడంతో పాటు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకుడు గజ్జెల శశికుమార్ మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా కాన్షీరాం చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని, నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కాన్షీరాం ఆశయాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ వరంగల్ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కొంపల్లి పరుశరాములు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఏనుగుల లింగన్న, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నిషాని సురేష్, మండల నాయకులు గజ్జల శివాజీ, బంటు మహేష్, పసుల శ్రావణ్, రామంచ పవన్, నాంపల్లి బత్తిని భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు

అనంతారం సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 06) : అనంతారం గ్రామంలో పెద్ద బతుకమ్మ నిమజ్జనం కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పకడ్బందీగా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం పర్యవేక్షణలో బ్రిడ్జి సమీపంలోని నిమజ్జన ఘాట్ వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు పొదలను ఎక్సకవేటర్ సహాయంతో పూర్తిగా తొలగించి శుభ్రం చేయించారు. ఆడపడుచులు, గ్రామస్తులు బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా నిమజ్జన ప్రదేశానికి వెళ్లే రహదారిని చదును చేసి సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. పండుగ వేళ భక్తులకు అన్ని వసతులు కల్పించేలా పటిష్ట చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మారుతి, ఉపసర్పంచ్ కదం జయంత్, వార్డు సభ్యులు మల్యాల రాజశేఖర్, పీటర్, రమేష్, నాయకులు నర్సయ్య, గోనెపల్లి వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 06) : చెన్నారావుపేట మండలం పదహారు చింతల తండాకు చెందిన బోడ ఈరమ్మ మృతి చెందడంతో ఆమె పార్థివదేహానికి పీఏసీఎస్ చైర్మన్ గోపాల్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ విక్రమ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చెరువుకొమ్ము తండా ఉపసర్పంచ్ మోహన్, వార్డు సభ్యులు కేశ్య నాయక్, జెత్య, మాజీ సర్పంచ్ గణేష్, శంకర్, రాంజీ, రాజు, శ్రీను, బోజ్యా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో నాగర్‌కర్నూల్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు

- వనరుల సద్వినియోగంపై దృష్టి
- పారిశుద్ధ్యం, డ్రైనేజీపై శ్రద్ధ
- చైర్మన్ తీగల సునీంద్ర



కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (అక్టోబర్ 07) : నాగర్‌కర్నూల్ పట్టణ అభివృద్ధిలో యువ నాయకత్వం తనదైన ముద్ర వేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ల మద్దతుతో మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తీగల సునీంద్ర, పట్టణ సమస్యల పరిష్కారంతో పాటు మున్సిపాలిటీకి ఉన్న వనరులను సద్వినియోగం చేయడంపై దృష్టి సారిస్తున్నారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. అదే సమయంలో కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలను కలుపుకుపోతూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటన..

పట్టణంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, దోమల నివారణ, చెట్ల తొలగింపు, రోడ్ల పరిసరాల పరిశుభ్రత, సుందరీకరణ వంటి అంశాలపై చైర్మన్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ముఖ్యంగా పండుగలు, ప్రత్యేక కార్యక్రమాల సమయంలో పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి సంబంధిత సిబ్బందితో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండే చైర్మన్‌గా సునీంద్ర ముందుకు సాగుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

మున్సిపల్ ఆస్తులతో యువతకు అవకాశాలు..

పట్టణంలో నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ ఆస్తులను ఆదాయ వనరులుగా మార్చడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో చైర్మన్ సునీంద్ర ముందుకు సాగుతున్నారు. మటన్ మార్కెట్ ప్రాంతంలో గతంలో వినియోగంలో లేకుండా ఉన్న పాత ఖాళీ షాపులను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో టెండర్ల ద్వారా వినియోగంలోకి తీసుకురావడంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. ఈ షాపుల ద్వారా చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి, ముఖ్యంగా యువతకు అవకాశాలు కల్పించాలనే ఉద్దేశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇదే విధంగా నల్లబెల్లి రూట్‌లో మెయిన్ రోడ్డుపై ఉన్న ఖాళీ స్థలాలను కూడా టెండర్ల ద్వారా వినియోగంలోకి తీసుకురావాలనే ఆలోచన ముందుకు వచ్చింది. అలాగే బస్టాండ్ పరిధిలో మున్సిపాలిటీకి చెందిన ఖాళీ స్థలాలను టెండర్ల ద్వారా వినియోగంలోకి తీసుకొస్తే యువతకు, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

రూ.40 లక్షల అండర్ డ్రైనేజీకి కృషి..

నాగర్‌కర్నూల్ పట్టణంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అండర్ డ్రైనేజీ పనులకు సుమారు రూ.40 లక్షల నిధులు సమకూర్చడంలో చైర్మన్ సునీంద్ర కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. పట్టణ విస్తరణకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని ప్రజలు చెబుతున్నారు.

అందరినీ కలుపుకుపోయే ప్రయత్నం..

మున్సిపాలిటీలోని కౌన్సిలర్లతో సమన్వయం చేసుకుంటూ, వివిధ వర్గాల నాయకులను కలుపుకుపోతూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం చైర్మన్ సునీంద్ర విధానంగా కనిపిస్తోంది. రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వార్డుకు సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. యువకుడిగా మున్సిపల్ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన సునీంద్రపై పట్టణ యువతలో ప్రత్యేక ఆశలు నెలకొన్నాయి. ముఖ్యంగా మున్సిపాలిటీకి చెందిన ఖాళీ స్థలాలు, షాపులు, ఇతర వనరులను సద్వినియోగం చేసి నిరుద్యోగ యువతకు చిన్న వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా మరిన్ని చర్యలు తీసుకోవాలని యువత కోరుతోంది. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు పారిశుద్ధ్యం, డ్రైనేజీ, సుందరీకరణ, ఉపాధి అవకాశాల కల్పనపై మరింత దృష్టి సారిస్తే నాగర్‌కర్నూల్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. యువ నాయకత్వం, సమన్వయంతో కూడిన పాలన, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తీగల సునీంద్రకు ప్రజలు, యువత మరింతగా మద్దతుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

బీఆర్ఎస్ నాయకులు

కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 06) : నర్సంపేట రూరల్ మండల పరిధిలోని ఇప్పల్ తండా, ఏనుగల్ తండా గ్రామాల్లో ఇటీవల మరణించిన పార్టీ శ్రేణుల కుటుంబాలను మండల బీఆర్ఎస్ కమిటీ నాయకులు మంగళవారం స్వయంగా పరామర్శించారు. ఏనుగల్ తండా మాజీ సర్పంచ్ బానోతు రవి తండ్రి సోమ్లు నాయక్ మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే విద్యుత్ షాక్‌తో మృతి చెందిన భూక్య శ్రీను కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అనంతరం ఇప్పల్ తండాలో అకాల మరణం చెందిన ధారావత్ లచ్చ, ధారావత్ శ్రీనివాస్ కుటుంబాలను పరామర్శించి వారి బాధలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన కుటుంబాలకు కష్టకాలంలో అన్ని విధాలా అండగా నిలవడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు, క్లస్టర్ ఇన్‌చార్జీలు మోటూరి రవి, కట్ల సుదర్శన్ రెడ్డి, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, వల్లాల కర్ణాకర్, అల్లి రవి, మాజీ సర్పంచ్ బానోతు శంకర్, ధరావత్ బద్దు, ఇప్పల్ తండా ఉపసర్పంచ్ దారావత్ సురేందర్, పితావత్ కిషన్ నాయక్, బానోతు రవి, మాజీ ఉపసర్పంచ్ దారావత్ బద్రు, ధారావత్ భక్ష, నరసింహ, మైబు, నంద తదితరులు పాల్గొన్నారు.



కలం జ్యోతి
తెలుగు దినపత్రిక

'సిగ్మా' ప్రయాణం మరువలేనిది

సందీప్ కిషన్ హీరోగా, జాసన్ సంజయ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సిగ్మా' చిత్రంతో కోలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన యంగ్ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా సినిమా విజయంపై హర్షం వ్యక్తం చేశారు. లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న విడుదలై మంచి ఆదరణ దక్కించుకుంటోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దర్శకుడు జాసన్ సంజయ్‌కు ఉన్న స్పష్టత, ఆత్మవిశ్వాసం టీమ్ అందరిలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. 'సిగ్మా'తో తమిళంలో ప్రయాణం ప్రారంభించడం ఎంతో సంతృప్తినిచ్చిందని, థియేటర్లలో ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే ఈ జర్నీ చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆమె పేర్కొన్నారు.